| ఎవరు | ఏమిటి |
|---|---|
| గర్భిణీ స్త్రీలు | • రక్త హీనత, తగిన స్థాయిలో పోషకాలు, దానికోసం విభిన్న ఆహార పదార్థాలు తీసుకోవాల్సిన అవసరంపై అవగాహన పెంచడం<br>• ఆహార అలవాట్ల మీద ఉన్న సామాజిక కట్టుబాట్ల సడలింపు<br>• ఐరన్ ఫోలిక్ ఆసిడ్ (ఐ.ఎఫ్.ఏ.), కాల్షియం మాత్రలు, తగిన మోతాదులో అయోడైజ్డ్ ఉప్పు తీసుకోవడం.<br>• గర్భ సంరక్షణ జాగ్రత్తలు – ముందస్తు నమోదు, నులిపురుగుల మందు వేసుకోవడం, టీకాలు, క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం, సురక్షిత ప్రసవానికి తగిన రీతిలో సంసిద్ధంగా ఉండడం, ప్రమాద(రిస్కు) పరమైన అంశాల పట్ల తగిన జాగ్రతతో ఉండడం<br>• లింగ పరమైన అవరోధాలు, ప్రభుత్వ పథకాలు/కార్యక్రమాల ద్వారా అందే సేవలు/ ప్రయోజనాల పట్ల అవగాహన |
| బాలింతలు/ పాలిచ్చే తల్లులు | • రక్త హీనత, తగిన స్థాయిలో పోషకాలు, దానికోసం విభిన్న ఆహార పదార్థాలు తీసుకోవాల్సిన అవసరం, ఆహార కట్టుబాట్లపై అవగాహన పెంచడం,<br>• ప్రసవానంతర పరీక్షలు – ఐ.ఎఫ్.ఏ., కాల్షియం, అయోడైజ్డ్ ఉప్పు, నులిపురుగుల నివారణ, కుటుంబ నియంత్రణ, ప్రమాద(రిస్కు) పరమైన అంశాల పట్ల తగిన జాగ్రతతో ఉండడం<br>• శిశువు పుట్టిన వెంటనే వీలయినంత త్వరగా తల్లి పాలు పట్టించడం, పుట్టిన తరువాత ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే పట్టించడం, అదనపు పోషకాహారం అందించడం, అనారోగ్యంతో ఉన్నప్పుడు సరైన ఆహారం తీసుకోవడం, బలహీనంగా ఉన్న శిశువుల సంరక్షణ పరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవడం<br>• లింగ పరమైన అవరోధాలు, ప్రభుత్వ పథకాలు/కార్యక్రమాల ద్వారా అందే సేవలు/ ప్రయోజనాల పట్ల అవగాహన |
| కిశోర బాలికలు | • రక్త హీనత, తగిన స్థాయిలో పోషకాలు, సూక్ష్మ పోషకాలు కలిగిన ఆహార పదార్థాల ప్రయోజనం, నులి పురుగుల నివారణ, ఐ.ఎఫ్.ఏ. మాత్రల వాడకంపై అవగాహన పెంచడం<br>• తీసుకోవాల్సిన ఆహారం – పరిమాణం, పోషకాల మోతాదు<br>• 18 ఏళ్ళ లోపు వయసులో పెళ్లి వల్ల కలిగే దుష్పరిణామాలు<br>• బహిస్టు సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత, పునరుత్పత్తి ఆరోగ్యం, లింగ స్వభావం, భద్రత |
| స్వయం సహాయక సంఘాల వేదిక | • లింగ సమానత, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహారం, ఆరోగ్య సేవల అందుబాటు పరంగా ఉన్న అవరోధాలు<br>• బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహారం, ఆరోగ్య భద్రతకు సంబంధించి కీలక సందేశాలు<br>• తొలి శ్రేణి ఆరోగ్య కార్యకర్తల పాత్ర-బాధ్యతలు<br>• ఆయా అంశాలపై బేరసారాలు జరిపే నైపుణ్యాలు, అడ్వకసీ, గర్భిణీ మహిళలు, బాలింతలు, కిశోర బాలికల విషయంలో పోషకాహార ఎజెండాను ముందుకు తీసుకువెళ్ళడం. |

## ఏ రీతిలో

- ప్రధాన కార్యాలయ సిబ్బంది ద్వారా ప్రాజెక్టు ఆఫీసర్లు, మెంటర్లు, ఆరోగ్య కార్యకర్తలకు 'శిక్షకులకు శిక్షణ" కార్యక్రమాలు (ToT), పునఃశ్చరణ కార్యక్రమాలు నిర్వహించడం
- మెంటర్ల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతల అలవాట్లు, ప్రవర్తనా మార్పుల కోసం అవసరమైన 'బిహేవియర్ చేంజ్ కమ్యూనికేషన్' సెషన్లు నిర్వహించడం
- ప్రాజెక్టు ఆఫీసర్ల ద్వారా స్లం స్థాయి సమాఖ్యలు (ఎస్.ఎల్.ఎఫ్.లు), మహిళా ఆరోగ్య సమితిలు (ఎం.ఏ.ఎస్.), పెళ్ళయిన మహిళలకు అవగాహన, చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం
- గర్భిణీలు, బాలింతలు, సంరక్షకులతో ఆరోగ్య కార్యకర్తలు (హెల్త్ ఫెసిలిటేటర్లు) వ్యక్తిగతంగా మాట్లాడడం
- స్లం స్థాయి సమాఖ్యలు (ఎస్.ఎల్.ఎఫ్.లు), మహిళా ఆరోగ్య సమితిలు (ఎం.ఏ.ఎస్.) ద్వారా కార్యక్రమ అమలు, పర్యవేక్షణ, ఫాలో అప్
- సమగ్ర శిశు సంక్షేమ శాఖ, మెప్మా, జి.హెచ్.ఎం.సి., యు.సి.డి., ఆరోగ్య తదితర విభాగాలతో రాష్ట్ర స్థాయిలో ప్రధాన కార్యాలయ సిబ్బంది, స్థానికంగా ఫీల్డ్ టీం సమన్వయంతో కలిసి పని చేయడం

## ఎలా

- అవగాహన, చైతన్య కార్యక్రమాలు
- వర్క్ షాపులు, శిక్షణలు, సందర్శన యాత్రలు
- స్లం స్థాయి సమాఖ్యలు (ఎస్.ఎల్.ఎఫ్.లు), మహిళా ఆరోగ్య సమితిలు (ఎం.ఏ.ఎస్.) నెలసరి సమావేశాల్లో చర్చలు, సెషన్లు
- బాలింతలతో 'ప్రవర్తనా సంబంధిత మార్పుల కోసం కమ్యూనికేషన్ (బి.సి.సి.)' సెషన్లు
- గృహ సందర్శనలు, కుటుంబ సభ్యులతోనూ, విడిగా వ్యక్తులతోనూ బి.సి.సి. సమావేశాలు
- గృహ సందర్శనల సందర్భంగా అవగాహన, చైతన్య కార్యక్రమాలు
- తోటి వాళ్ళతో అవగాహన కలిపించడం (పీర్ ఎడ్యుకేషన్)
- స్వయం సహాయక సంఘాలు, స్లం స్థాయి సమాఖ్యలు, పట్టణ స్థాయి సమాఖ్యలు, మహిళా ఆరోగ్య సమితిలు, అంగన్ వాడీ సెంటర్లు, ప్రజారోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ సెంటర్లలో పోస్టర్లు, బ్యానర్లు ప్రదర్శించడం, కరపత్రాలు పంపిణీ చేయడం
- లక్ష్యంగా ఎంచుకున్న సమూహాలలోని ప్రజలు ఆయా ప్రభుత్వ పథకాలు, సేవలు అందుకొనేలా చూడడానికి ముందు శ్రేణిలో ఉండే ప్రభుత్వ సిబ్బందితో కలిసి సమన్వయంతో పని చేయడం.
  లక్ష్యంగా ఎంచుకున్న సమూహాలకు అంగన్ వాడీ కేంద్రాలలో అవగాహన, కౌన్సెలింగ్ అందించడం
  మొబైల్ ఎస్.ఎం.ఎస్ (SMS), బల్క్ సందేశాల పంపిణీ
- ప్రత్యేకమైన రోజులు, సాంప్రదాయ పండగలు, సాముదాయిక ఉత్సవాల నిర్వహణ
- వీడియోలు
- ఇంటరాక్టివ్ ఆటలు
- సందర్శనల పర్యవేక్షణ, సమావేశాల సమీక్ష, క్రమం తప్పకుండా రిపోర్టింగ్ చేయడం



## ఆశిస్తున్న ఫలితాలు

* క్రియాశీలకంగా ఉన్న వాటిలో 70 శాతం గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిశోర బాలికల పోషకాహార, ఆరోగ్య సంబంధిత అంశాలపై అవగాహన ఏర్పడుతుంది. తదనుగుణంగా ఈ పోషకాహార ఎజెండాను ముందుకు తీసుకుపోవడానికి అవి ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుంటాయి.
* క్రియాశీలకంగా ఉన్న వాటిలో 90 శాతం స్లం స్థాయి సమాఖ్యలు/మహిళా ఆరోగ్య సమితు లకు తమ లక్షిత ప్రజలు, వాళ్లకు అందవలసిన ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు, సేవలపై తగిన సమాచారం ఉంటుంది.
* స్వయం సహాయక సంఘాల వేదికల ద్వారా నూరు శాతం బాలింతలు, 40 శాతం కిశోర బాలికలను కార్యక్రమం చేరుతుంది.
* 75 శాతం గర్భిణీ స్త్రీలు, బాలింతలకు గర్భ సంరక్షణ, విభిన్న పోషకాహార పదార్థాలు తీసుకోవడం, పుట్టిన శిశువు సంరక్షణ, బిడ్డ పుట్టగానే వీలయినంత త్వరగా తల్లి పాలు పట్టించడం, శిశువుకు ఆరు నెలల వయసు వరకు కేవలం తల్లి పాలు మాత్రమే పట్టించడం, సరైన సమయంలో అదనపు పోషకాహారం అందించడం వంటి అంశాలపై తగిన అవగాహన ఏర్పడుతుంది.
* 75 శాతం గర్భిణీ స్త్రీలు, బాలింతలు, 30 శాతం కిశోర బాలికలు క్రమం తప్పకుండా ఐరన్ ఫోలిక్ ఆసిడ్ (IFA) మాత్రలు తీసుకుంటూ ఉంటారు.
* గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిశోర బాలికలలో మెరుగైన పోషకాహారం, ఆరోగ్య ప్రమాణాలను సాధించే క్రమంలో అవరోధంగా ఉన్న లింగ, సామాజిక పరమైన అడ్డంకులపై 50 శాతం లక్షిత ప్రజలకు అవగాహన వస్తుంది.
* పట్టణ ప్రాంతాలలోని మురికి వాడలలో నివసించే గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిశోర బాలికలలో మెరుగైన పోషకాహారం, ఆరోగ్య ప్రమాణాలను సాధించడానికి అనువైన వ్యూహాలు, తక్కువ వ్యయంతో కూడిన ప్రజా ఆధారిత కార్యక్రమాలు రూపొందుతాయి.

apmas
**మహిళా అభివృద్ధి సొసైటీ, ఆంధ్ర ప్రదేశ్ (ఎపి మాస్)**
హెచ్.ఐ.జి. 11 & 12. హుడా కాలనీ, తానేషా నగర్, మణికొండ. హైదరాబాద్ – 500089
ఫోన్: 91 08413 403 118, 91 08413 403 120, www.apmas.org I info@apmas.org

ఈ కార్యక్రమానికి ఆర్థిక, సాంకేతిక సహకారం అందిస్తున్న బి.ఎం.జి.ఎఫ్.కు కృతజ్ఞతలు

apmas



# గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిశోర బాలికలలో (15-29 ఏళ్ళు) పోషణ, ఆరోగ్య ప్రమాణాలను మెరుగుపరచడంలో పట్టణ స్వయం సహాయక సంఘాల సమర్ధత

# మార్పు

## ఆంధ్ర ప్రదేశ్ మహిళా అభివృద్ధి సంస్థ (APMAS) గురించి

ఎపి మాస్ జాతీయ స్థాయిలో స్వయం సహాయక సంఘాలు/సంస్థల కోసం పని చేస్తున్న ఒక రిసోర్స్ సంస్థ. 'భారత దేశంలో సుస్థిర స్వయం సహాయక ఉద్యమం' అనే లక్ష్య సాధన 2001లో ఏర్పాటైంది. పటిష్టమైన సహకార విలువలు, సూత్రాలు పునాదిగా ఏర్పడిన స్వయం సహాయక సంస్థలను బలోపేతం చేస్తూ, పూర్తిగా సభ్యుల అధీనంలో, సభ్యుల యాజమాన్యంలో, సభ్యుల నియంత్రణలో పని చేసే రీతిలో వాటిని తీర్చిదిద్దడం పైన ఎపి మాస్ ప్రధానంగా దృష్టి నిలుపుతోంది. దానికోసం సంస్థాగత రేటింగ్, సామర్థ్య పెంపుదల, జీవనోపాధులకు ప్రోత్సాహం, పరిశోధన, విధాన పరమైన అడ్వకసీ వంటి కార్యక్రమాలు చేపడుతోంది. ఈ క్రమంలో, స్వయం సహాయత, పరస్పర ప్రయోజనం, స్వీయ బాధ్యత వంటి విలువల మీద విశ్వాసమున్న స్వయం సహాయక ప్రోత్సాహక సంస్థలు (SHPIs), స్వయం సహాయక బృందాలు(SHGs)- వాటి సమాఖ్యలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (FPOs), సహకార సంఘాలు, గ్రామ స్థాయిలో పనిచేసే ఇతర ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, బ్యాంకులు,ప్రైవేట్ రంగ సంస్థలు, ప్రభుత్వ విభాగాలతో కలిసి పని చేస్తుంది. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిశోర బాలికల్లో పోషణ, ఆరోగ్య స్థితిగతులను మెరుగుపరచడంలో స్వయం సహాయక సంఘాల వేదికలు ఎంత సమర్థవంతంగా పనిచేస్తాయనేది అర్థం చేసుకోవడానికి ఎపి మాస్ "మార్పు" అనే ఒక ప్రయత్నాన్ని యాక్షన్ రీసర్చ్ ప్రాజెక్టుగా అమలు చేస్తోంది.

## "మార్పు" ప్రాజెక్టు గురించి



భారతదేశంలో ఐదేళ్ళ వయసు లోపు పిల్లల్లో 35.7% పిల్లలు తక్కువ బరువుతో ఉన్నారు. 38.4% మంది పిల్లల ఎదుగుదల సరైన రీతిలో లేదు. చిన్న పిల్లల్లో పది మందిలో ఒక్కరికి మాత్రమే సరిపడా ఆహారం అందుతోంది. మహిళలలో 53% మంది, గర్భిణీ స్త్రీలలో 50% మంది రక్త హీనతతో బాధపడుతున్నారు (NFHS-4). గర్భిణీ స్త్రీలు సరైన పోషకాహారం తీసుకోకపోవడమే పిల్లలు తక్కువ బరువుతో పుట్టడానికి ప్రధాన కారణమని తేలింది. 2013-14లో పిల్లల మీద జరిపిన ఒక రాపిడ్ సర్వేలో. 18.6% శిశువులు 2.5 కిలోల కన్నా తక్కువ బరువుతో పుట్టినట్టు తేలింది.

ఇక దేశంలో దాదాపు సగం మంది కిశోర బాలికలు తీవ్ర స్థాయి పోషకాహార లోపంతో బాధపడుతున్నట్టు పోషకాహార స్థితిగతులు, ప్రాధాన్యతలకు సంబంధించి సంగ్రహ నివేదిక 'న్యూట్రిషన్ ప్రొఫైల్ మార్చి, 2014' వెల్లడించింది. ఒకరకంగా గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే, పట్టణ ప్రాంతాలలో నివసించే పేద మహిళలు, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలలోనే మాతృత్వ, శిశు ఆరోగ్య సంబంధిత సమస్యలు ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తున్నది.

నేపాల్, బంగ్లాదేశ్, ఛత్తీస్ ఘర్, బీహార్ తదితర ప్రాంతాలలో జరిపిన పరిశోధనలలో, గ్రామీణ ప్రాంతాలలో మాతా, శిశు ఆరోగ్య సంబంధిత అంశాల పరంగా అక్కడి స్వయం సహాయక బృందాలు వేదికలుగా అనువైన కమ్యూనికేషన్ వ్యూహాలు ఎంచుకుని మంచి ఫలితాలు సాధించినట్టు తేలింది. గర్భిణీ స్త్రీలు, బాలింతలలో ప్రవర్తనా పరమైన పాజిటివ్ మార్పులు తీసుకురావడంలో అక్కడి స్వయం సహాయక సంఘాలు చురుకైన పాత్ర పోషించాయి. అయితే పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాలు వేదికలుగా పోషణ, ఆరోగ్య స్థితిగతుల పరంగా మెరుగైన ఫలితాలు, ప్రమాణాలు అందుకున్న దాఖలాలు అంత స్పష్టంగా లేవు. ఈ నేపథ్యంలో, సంబంధిత సేవలకు డిమాండ్ పెంచడం, తద్వారా గర్భిణీ మహిళలు, బాలింతలు, కిశోర బాలికల్లో పోషకాహార, ఆరోగ్య స్థితిగతుల ప్రమాణాలు పెంచడంలో పట్టణ ప్రాంత స్వయం సహాయక సంఘాలు పోషించే సమర్థవంతమైన పాత్రను అర్థం చేసుకోవడానికి బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ వారి భాగస్వామ్య సహకారంతో ఎపి మాస్ ఈ యాక్షన్ రీసర్చ్ ప్రాజెక్ట్ చేపట్టింది.

**ప్రాజెక్టు అమలయ్యే ప్రాంతం:** ఆంధ్ర ప్రదేశ్ లో ఒంగోలు, తిరుపతి పట్టణాలు, తెలంగాణలో హైదరాబాద్ జి.హెచ్.ఎం.సి. ప్రాంత పరిధి.

**వ్యవధి:** ఆగస్టు 2016 నుంచి డిసెంబర్ 2019 వరకు

**లబ్దిదారులు/లక్ష్యం పరిధి:** 15000 మంది గర్భిణీ స్త్రీలు, బాలింతలు, 18నెలల లోపు చిన్న పిల్లలు, కిశోర బాలికలు.

**భాగస్వామ్య సంస్థలు:** ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు, మెప్మా (పట్టణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన సంస్థ), జి.హెచ్.ఎం.సి. (గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్)లోని యు.సి.డి. విభాగం, మహిళా శిశు సంక్షేమ విభాగాలు, కుటుంబ సంక్షేమ విభాగాలు, శ్రీ పద్మావతి మహిళా అభ్యుదయ సంఘం, తిరుపతి

**పరిశోధనా భాగస్వామ్యం:** IQVIA కన్సల్టింగ్ అండ్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

## ప్రాజెక్టు లక్ష్యం

రెండు (ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ) రాష్ట్రాలలో, మూడు ఎంపిక చేసిన పట్టణ ప్రాంతాలలోని మహిళా స్వయం సహాయక సంఘాలతో కలిసి పని చేస్తూ, పోషకాహారం, ఆరోగ్య సంబంధిత అంశాల్లో పరిజ్ఞానం, నైపుణ్యాలు, ఆచరణాత్మక పద్ధతులను మెరుగుపరచడానికి ఆయా పట్టణ ప్రాంతాలకు అనువైన సాక్ష్యాధారిత కార్యక్రమాలను, వ్యూహాలను తెలుసుకోవడం- అలాంటి కార్యక్రమాలను అభివృద్ధి చేయడం.

## ప్రాజెక్టు ఉద్దేశాలు

- పట్టణ ప్రాంతాలలోని పేద మహిళల పోషకాహార సమస్యలను క్షుణ్ణంగా అర్థం చేసుకోవడం, కుటుంబ స్థాయి, సామాజిక స్థాయి, సేవల అందుబాటు పరంగా విభిన్న స్థాయిల్లో ఉండే లింగపరమైన, సామాజిక పరమైన, ఆర్థిక పరమైన అడ్డంకులను లోతుగా అర్థం చేసుకోవడం.
- అందుబాటులో ఉన్న పరిజ్ఞానం, అనుభవం ఆధారంగా, పట్టణ ప్రాంతాలలోని మురికి వాడలకు చెందిన ఎస్.హెచ్.జి.లు వేదికలుగా అనువైన కార్యక్రమ వ్యూహాలను రూపొందించడం.
- వ్యూహానికి అనుగుణంగా విభిన్న కార్యక్రమాలను, నమూనా ప్రయత్నాలను అమలు చేయడం
- కార్యక్రమ అమలు ప్రక్రియలోనే పటిష్టమైన అంతర్గత పర్యవేక్షణ పద్ధతులతో మదింపు చేపట్టడం- విభిన్న ప్రయత్నాలు, నమూనాల అమలు పరంగా సాపేక్షికంగా వ్యయ, ఫలితాల సానుకూలత అంచనా కోసం తగిన అనుభవాలు, సాక్ష్యాల కోసం కార్యక్రమాన్ని సంగ్రహంగా విశ్లేషించడం

## ప్రాజెక్టు దశలు



ఈ యాక్షన్ రీసర్చ్ ప్రాజెక్ట్ మూడు నిర్దిష్ట దశల్లో అమలవుతుంది. శాస్త్రీయ పద్ధతిలో, ఒక పద్ధతి ప్రకారం కార్యక్రమాన్ని అమలు చేస్తూ, ఆ క్రమంలో నేర్చుకోదగిన అనుభవాలను, పరిశోధన ఆధారిత సాక్ష్యాలను డాక్యుమెంట్ చేయడానికి గాను ఈ దశలు ఉపయోగపడతాయి.

| | |
|---|---|
| **ప్రారంభ దశ** | పరిశోధిత అంశాల సమీక్ష, అన్వేషణాత్మక పరిశోధనలు, పని చేసే ప్రదేశాల ఎంపిక, సలహా, సంప్రదింపుల కమీటీల సమావేశాలు, 'మార్పు' సిద్ధాంతానికి తుదిరూపు ఇవ్వడం, అమలు వ్యూహాల రూపకల్పన, కీలక సంస్థలు/భాగస్వామ్యులతో అవగాహనా ఒప్పందాలు, శిక్షణా మాడ్యూళ్లు, ప్రవర్తనా సంబంధిత మార్పు కోసం చేపట్టే కమ్యూనికేషన్ మెటీరియల్ రూపకల్పన, బేస్ లైన్ ఉపకరణాలను సిద్ధం చేయడం |
| **అమలు దశ** | బేస్ లైన్ సర్వే, ఎం.ఐ.ఎస్. ఏర్పాట్లకు తుదిరూపు, క్షేత్ర స్థాయి సిబ్బంది, సంబంధిత ప్రభుత్వ విభాగాలకు చెందిన ముందు స్థాయి సిబ్బందికి సామర్థ్య పెంపుదల కార్యక్రమాల నిర్వహణ, భాగస్వామ్య పద్ధతిలో నేర్చుకోవడం, కార్యాచరణకు అనుగుణంగా ప్రాజెక్టును అమలు చేయడం, ప్రభుత్వ విభాగాలతో భాగస్వామ్య సమన్వయం, కార్యక్రమ అమలు క్రమంలోనే నిరంతర విశ్లేషణ, డాక్యుమెంటేషన్ ఆధారిత పర్యవేక్షణ, పునఃశ్చరణ కోసం శిక్షణా కార్యక్రమాలు, మధ్యంతర (మిడ్ లైన్) సర్వే, సలహా, సంప్రదింపుల కమీటీల సమావేశాలు, సమీక్ష-కార్యక్రమంలో అనువైన సవరణలు చేపట్టడం, విధాన పత్రాల రూపకల్పన చేయడం |
| **విశ్లేషణ/ మదింపు దశ** | విభిన్న పద్ధతులు (పరిమాణాత్మక, విశ్లేషణాత్మక) ద్వారా ఒక నిర్దిష్ట క్రమంలో కార్యక్రమంలో అందుకున్న సాక్ష్యాధారాలను విశ్లేషిస్తూ, తుది సర్వే చేపట్టడం; విధాన పత్రాల రూపకల్పన, కార్యక్రమాన్ని మరింత విస్తృతం (అప్ స్కేల్) చేసేందుకు గాను సాక్ష్యాధారాలు, సంప్రదింపుల నివేదికలు, సూచనలను విస్తృత స్థాయిలో పంపిణీ చేయడం. |

## ప్రాజెక్టు సిబ్బంది



| ప్రధాన కార్యాలయ సిబ్బంది | ఫీల్డ్ టీం (మూడు ప్రాంతాలలో) |
|---|---|
| • ప్రాజెక్టు మేనేజర్ | • ప్రాజెక్టు ఆఫీసర్లు (3) |
| • కెపాసిటీ బిల్డింగ్ & బిహేవియరల్ చేంజ్ కమ్యూనికేషన్ స్పెషలిస్ట్ | • మెంటర్లు (9) |
| • ఎం.ఐ.ఎస్. స్పెషలిస్ట్ | • హెల్త్ ఫెసిలిటేటర్లు (65) |



## కార్యక్రమ అమలు వ్యూహం

మాతా, శిశు మరణాల రేటును తగ్గించడంలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా మురికివాడలలో నివసించే పేద కుటుంబాలలో ఆరోగ్య ప్రమాణాలను పెంచడానికి ఇది బాగా తోడ్పడుతుంది. దేశంలో పోషకాహార లోపం సమస్యను పరిష్కరించాలంటే, విభిన్న అంశాలు/పరిష్కారాలతో కూడిన ఒక సమగ్రమైన, సంపూర్ణమైన విధానం అవసరం. కిశోర బాలికలకు సరైన పోషకాహారం అందించడం, చిన్న వయసులోనే పెళ్ళిళ్ళు చేయకుండా ఉండడం, తొలిసారి గర్భాన్ని ధరించడాన్ని ఒకింత ఆలస్యం చేయడం, తక్కువ బరువుతో పిల్లలు పుట్టకుండా చూడడం, వాళ్ళలో సూక్ష్మ పోషకాల లోపం లేకుండా చూసేందుకు గాను గర్భిణీ స్త్రీలకు తగిన పోషకాహారం అందించడం, శిశువులు, చిన్న పిల్లలకు సంబంధించి పాటించవలసిన ఆహార అలవాట్లు (ముఖ్యంగా పుట్టిన వెంటనే శిశువుకు వీలయినంత త్వరగా తల్లి పాలు పట్టించడం, ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వడం వంటివి), కిశోర బాలికలకు తగిన పోషకాహరం అందేలా చూడడం, పోషకాహారం విషయంలో ఆడ, మగ అనే తేడా చూపకపోవడం వంటివన్నీ ఈ సమగ్ర విధానంలో భాగం కావాలి. పోషకాహార ప్రమాణాల పరంగా మెరుగైన ఫలితాలు సాధించాలంటే, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిశోర బాలికల్లో ప్రవర్తనాపరమైన మార్పులు తప్పనిసరి. దానికి అనుగుణమైన రీతిలో వాళ్ళలో పరిజ్ఞానం పెంపొందించేందుకు సరైన వ్యూహాలు, కార్యక్రమాలు అవసరం.



